జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం | 23 | ఆగస్టు | 2025 | పేజీలు: 15



2

ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు
## సద్వినియోగం చేసుకోవాలి
చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### పనుల జాతర 2025 కార్యక్రమంలో పాల్గొన్న
## ఎమ్మెల్యే బియ్యన్ని మనోహర్ రెడ్డి



**యాలాల్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర -2025 కార్యక్రమంలో భాగంగా యాలాల్ మండలం జుంటుపల్లి, పగిడిపల్లి గ్రామాలలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన మరియు ముకుందాపూర్ గ్రామంలో రూ.8 లక్షలతో నూతనంగా నిర్మించే అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జుంటుపల్లి గ్రామంలో పశువుల షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి యాలాల్ మండల పిఏసిసి చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీమాజీ సీనియర్ నాయకుడు ముకుందాపూర్ సాయిలు జుంటుపల్లి సీనియర్ నాయకుడు విజయ్ కుమార్ పగిడిపల్లి నరసింహులు వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




### మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం
# కట్టుబడి ఉంది
### శాంతి భద్రతలతోనే పెట్టుబడులు సాధ్యం

- మహిళా పోలీస్ సిఫారసుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- శాంతి భద్రతల సంరక్షణలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్
- విద్యా విధానంలో కొత్త ఒరవడికి ప్రభుత్వం శ్రీకారం
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**రాజేంద్రనగర్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహిస్తున్న మహిళ పోలీసుల మూడు రోజుల సదస్సు ముగింపు సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. మూడు రోజుల సదస్సు ద్వారా మహిళా సిబ్బంది సంక్షేమానికి చేసే సిఫారసులను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ..మిగతా 2లో

### నియోజకవర్గ అభివృద్ధే కాంగ్రెస్
## ప్రభుత్వ ప్రధాన ఎజెండా..



తిరుమలగిరి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డుల అభివృద్ధే తన ప్రధాన ఎజెండా అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.రసూల్ పుర సిల్వర్ కాంపౌండ్ డబుల్ బెడ్ రూం ప్రాంగణంలోని ప్రజల మంచినీటి అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ మంజూరు చేసిన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తో శుక్రవారం డబుల్ బెడ్ రూం వాసులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని బోర్ వెల్ వేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత 10సంవత్సరాలనుండి అధికారంలో ఉన్న నాటి బిఆర్ఎస్ నాయకులు స్థానిక ప్రజల కనీస అవసరాలు పట్టించుకోలేదని,తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో మాట్లాడి నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నిధులు ..మిగతా 2లో

### నిష్పత్తి ప్రకారం పేద ప్రజలకు
## అందని సీఎంఆర్ఎఫ్ చెక్కులు



**సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి): నిష్పత్తి ప్రకారం పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందడం లేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించే అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ“లబ్ధిదారులకు ..మిగతా 2లో

## ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**శంకర్ పల్లి ఆగస్టు 22. (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం శంకర్ పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామ శివారులో పనుల జాతర-2026 కార్యక్రమంలో భాగంగా ఉపాధి మహాలింగాపురం గ్రామానికి చెందిన బోడ వెంకటయ్య కు ఉపాధి హామీ పథకం కింద మంజూరైన కోళ్ల షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శంకర్ పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో 25 లక్షల రూపాయల వివిధ రకాల పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా జరుగుతాయని అర్హులైన వారికి వివిధ పథకాల ద్వారా లబ్ధిని ప్రభుత్వం చేకూరుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్, శంకర్ పల్లి పిఏసిఎస్ డైరెక్టర్ కాడి గారి రాజశేఖర్ రెడ్డి, మహాలింగాపురం మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య, శంకర్ పల్లి మాజీ ఉపసర్పంచ్ ఎస్. ప్రవీణ్ కుమార్, పొద్దుటూరు మాజీ ఎంపీటీసీ బొల్లారం వెంకటరెడ్డి, నాయకులు కె. గోపాల్, చేకూర్త గోపాల్ రెడ్డి, జూలకంటి పాండురంగారెడ్డి, కొంగర మల్లేష్, తహసిల్దార్ సురేందర్, ఇంచార్జ్ ఎంపీడీవో గోపాలకృష్ణ, ఏపీవో నాగభూషణం, సీఐ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిష్పత్తి ప్రకారం పేద ప్రజలకు అందని సీఎంఆర్ఎఫ్ చెక్కులు



**మొదటి పేజీ తరువాయి...**

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే విధానంలో స్పష్టత లేకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఒక పద్ధతి, ఒక ప్రణాళిక ప్రకారం చెక్కులు మంజూరు చేసేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వంలో అలాంటి స్పష్టత లేకుండా, ఏ నిష్పత్తి ప్రకారం చెక్కులు ఇస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచిపోయినా ఇంకా ప్రజలకు తగిన సమాచారం ఇవ్వలేదు. కనీసం ఇకనైనా ప్రభుత్వం ఒక పద్ధతి, ఒక నిష్పత్తి ప్రకారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మొదటి పేజీ తరువాయి...**



ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. నియామక సమయంలో లేని లింగ వివక్ష విధుల్లో చూపడం సరైనది కాదని, మహిళ పోలీసులో మహిళా అనే పదాన్ని తొలగించాలన్న సిఫారసు మంచి ఆలోచనని , రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఈ సిఫారసు తో తాను ఏకీభవిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. నియామక సమయంలో లింగ వివక్ష లేకుండా ఎంపిక చేస్తున్న నేపథ్యంలో విధుల్లో కూడా సమానంగా చూడాలన్న ప్రతిపాదన సరైందేనని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. మహిళా సిబ్బంది వ్యక్తిగత అవసరాలు, యూనిఫామ్ అవసరాలు అన్ని అమలు చేయదగినవే అవేమి గొంతెమ్మ కోరికలు కాదని అన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది సమస్యలపై త్వరితగతిన కమిటీ వేసి సైంటిఫిక్ గా రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే సిబ్బంది అవసరాల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉంటుందని తెలిపారు.

రాష్ట్ర సిబ్బంది అవసరాలు తీర్చి ప్రజల జీవనస్థితిగతులను ఏరకంగా మార్చగలం అన్న భావనతో మానవీయ కోణంలో పరిపాలించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు.

ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలి అంటే, పెట్టుబడులు రావాలి అంటే శాంతి భద్రతలు బాగుండాలి, అప్పుడే పెట్టుబడులు వస్తాయని తెలిపారు. అంకిత భావంతో పనిచేసే పోలీసు సిబ్బంది ఉన్నప్పుడే అది సాకారం అవుతుంది అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు, ఉత్సవాలు జరిగాయి పోలీసులు జీవితాలను పనంగా పెట్టి చిన్న దుర్ఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందన్నారు. పోలీసు సిబ్బంది శ్రమ రాష్ట్ర అభివృద్ధికి మూలం అన్నారు. పోలీసు సిబ్బంది వ్యక్తిగత సమస్యలతో పాటు శాఖపరమైన అవసరాలు కార్యాలయాల భవనాలు, పోలీస్ స్టేషన్ లు, సిబ్బంది క్వార్టర్స్ వంటి సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తీసుకురావాలని పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు.

రాష్ట్రంలో విద్యా విధానంలో కొత్త ఒరవడిని ప్రజా ప్రభుత్వం సృష్టిస్తుందని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో, 200 కోట్ల రూపాయల పెట్టుబడితో ఒక్కో స్కూల్ ను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒకేసారి 104 పాఠశాలలు నిర్మిస్తున్నాం అన్నారు. పోలీస్ సిబ్బంది పిల్లలు చదువుకునేందుకు ఒక యంగ్ ఇండియా ఇప్పటికే ప్రారంభించామని అది బాగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం తెలిపారు.

సామాజిక ఒత్తిడి, ఉన్నతాధికారుల ఒత్తిడి, రాజకీయ ఒత్తిళ్ళ నేపథ్యంలో పోలీస్ సిబ్బంది వారి పిల్లల చదువులపై దృష్టి పెట్టే పరిస్థితి ఉండదు, ఈ విషయంలో తల్లిదండ్రులుగా వారు ఆందోళనలో ఉంటారని గమనించి మంచి విద్యను అందించాలని, పోలీసు పిల్లల భవిష్యత్తు బాధ్యతను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.



# నియోజకవర్గ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఎజెండా..

**మొదటి పేజీ తరువాయి...**

తీసుకువచ్చానని అన్నారు. ప్రజలకు ఎంతో ముఖ్య అవసరాలైన మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడానికి నిధులను వెచ్చిస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అందరి సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా గెలుపొందిన తాను నియోజకవర్గ అభివృద్ధికే అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పండగ నిర్వహణపై హిందూ ఉత్సవ సమితి సహకరించాలి

**వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపు కోవాలి**

**తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి**



**తాండూరు ఆగస్టు 22 ప్రజా జ్యోతి:-** ఈ నెల 27న జరిగే వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకునే ందుకు తాండూరు హిందూ ఉత్సవ కేంద్ర సమితి అన్ని విధాల సహకరించాలని తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి సూచించారు. వినాయక చవితిలో భాగంగా జరుపుకునే నిమజ్జనానికి ఒక రోజు ముందేగానే లడ్డూల వేలం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

శుక్రవారం రోజు హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ నర్సింలు, గౌరవ అధ్యక్షుడు రాజుగౌడ్ లు లడ్డూ వేలంపై పలు సూచనలు చేశారు. ఐదు రోజుల పాటు వినాయకున్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించడం తదుపరి వినాయక నిమర్జనం రోజే లడ్డు వేలంపాట నిర్వహించే దానిని సవరిస్తూ ఒకరోజు ముందుగానే నిర్ణయించడం బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. లడ్డు వేలం పాట ముగిసినప్పటికీ అట్టి లడ్డును నిమజ్జనం రోజు పూజలు నిర్వహించి వేలంలో దక్కించే ఏర్పాటు చేద్దామని నిర్ణయాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. మరోవైపు వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ పై సమితి సభ్యులు తాండూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ బాలకృష్ణ రెడ్డితో ప్రత్యేక సమావేశం అయ్యారు. పండగ సందర్భంగా నిర్వహకులు పోలీసుల అమలు చేసే నిబంధనలు పాటించేలా చూడాలని డీఎస్పీ సమితి సభ్యులకు సూచించారు. వినాయక మండలపాలకు అనుమతులు, పొందిన విధంగానే డీజే సౌండ్స్ వంటివి నిషేధం ఉందన్నారు. అలాగే ఏవిధమైన ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు అన్ని పాటించేలా చూడాలని డీఎస్పీ సమితి సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ ఉత్సాహక సమితి సభ్యులు పాల్గొన్నారు.

# అడ్వొకేట్ సిద్ధిక్ ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణానికి చెందిన మహమ్మద్ సిద్ధిక్ ఇటీవల ఎల్ఎల్ బి పూర్తిచేసుకొని అడ్వొకేట్ గా పట్టా పొందిన సందర్భంగా అడ్వొకేట్ సిద్ధిక్ ను శుక్రవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సన్మానినించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రాంత యువకులు ఉన్నత విద్య అభ్యసించి పట్టా తీసుకోవడం గర్వకారణం అని అన్నారు. అనంతరం అడ్వొకేట్ సిద్ధిక్ ని శాలువ కప్పి, పూల మాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజి కోప్షన్ సభ్యులు మీర్ మహామూద్ అలీ, మాజీ కౌన్సిలర్ మీర్ తహేర్ అలీ, బిఆర్ఎస్ నాయకులు నాయుమ్, మసారత్ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పని సరిగా ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాల్ రెడ్డి**





**మోమిన్ పేట్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి** ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరిగా ఉండాలి అని గ్రామ అధ్యక్షుడు బాల్ రెడ్డి అన్నారు శుక్రవారం నాడు మోమిన్ పేట్ మండలం లో గల చక్రం పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పనుల జాతర అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరిగా తవ్వుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ కార్యక్రమాన్ని ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ పనులను చేపట్టాల్సి వస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకుడు గుంతలు. మరుగుదొడ్ల నిర్మాణం. పశువుల పాకలు. మొదలైన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు, ఉపాధి హామీ సిబ్బందికి ఉత్తమ కార్మికులకు సన్మానంచారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ యాదగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి బాల్ రెడ్డి గ్రామ చిత్త సఫాయి ఎం నాగేష్ కారోబార్ జి నాగేష్ ఉపాధి హామీ బి రామచంద్రయ్య విలేజ్ సెక్రటరీ విక్రం రెడ్డి గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి డి బాల గౌడ్ జి మైపాల్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ టి మల్లేశం గ్రామపంచాయతీ సిబ్బంది నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బషీరాబాద్ మండలంలో పనుల జాతర

**ఇంకుడు గుంత నిర్మాణానికి భూమి పూజ చేసిన**

**స్పెషల్ ఆఫీసర్ సుదర్శనం**





**బషీరాబాద్ ఆగస్టు22 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో పనుల జాతర 2025 సంవత్సరం భాగంగా శుక్రవారం రోజు బషీరాబాద్ మండలం స్పెషల్ ఆఫీసర్ ఇంకుడు గుంత నిర్మాణానికి భూమి పూజా చేయడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ పనుల జాతర 2025 సంవత్సరంలో ఆగస్టు 22 పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టిన పూర్తయిన పనులు ప్రారంభం, కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలుపెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఎనర్జీ ఎస్ ఈసీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ, అశోక్ ,ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్ ,నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**మండల ప్రత్యేక అధికారి డాక్టర్ సదానంద అన్నారు.**



**మోమిన్ పేట్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి**శుక్ర వారం నాడు మూమిన్ పేట్ మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో విజయ లక్ష్మితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి పౌష్టికార మందించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం చేసే కార్మికులు పరిశుభ్రంగా ఉండి, చేతులు కాళ్లు శు భ్రంగా కడుక్కొని, వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంటలు చేయాలని వడ్డించేటప్పుడు కూడా పరిశు భ్రంగా ఉండి వడ్డించాలని అన్నారు. ముఖ్యంగా పాఠశాల ఆవరణములో వంటగది. మరుగుదొడ్లు. మూత్రశాలను. తరగతి గదులు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలు పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు భోజనంతోపాటు మంచి విద్యను అందించే బాధ్యత కూడా మనపై ఉందని అన్నారు. విద్యార్థులకు చిన్నతనములోనే అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుడు పాఠశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శి స్వప్న. ఉపాధ్యాయులు. అంగన్వాడీ టీచర్స్. మధ్యాహ్న భోజన కార్మికులు. విద్యార్థులు పాల్గొన్నారు

## పాఠశాలకు అన్ని తనై చూసుకుంటున్న ప్రధానోపాధ్యాయులు మోరంగపల్లి అశోక్





ధారూర్ ఆగస్ట్ 22(ప్రజా జ్యోతి ) మండల పరిధిలోని నాగసమందర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో భారీ వర్షం పడడంతో పాఠశాల ప్రాంగణంలో నీళ్లు నిండి విద్యార్థులు క్రింద పడుతున్నరు. చూసి తట్టుకోలేక తనే స్వయంగా మట్టిని త్రవ్వి నీళ్లు నిండిన ప్రదేశంలో మట్టిని పోసుకొని మట్టిని పారాతో మట్టిని నీళ్లలోకి వేసి విద్యార్థులకు నడవడానికి ఇబ్బంది లేకుండా చూసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు చేసిన పనికి గ్రామస్తులు యువకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బషీరాబాద్ నూతన ఏపీఎంగా శివయ్య బాధ్యతలు స్వీకరణ



బషీరాబాద్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం నూతన ఏపీఎంగా శివయ్య శుక్రవారం సమైక్య కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్నటువంటి ఏపీఎం పద్మారావు నారాయణపేట జిల్లా మక్తల్ మండల్ కు బదిలయ్యారు. నూతనంగా వచ్చిన ఏపిఎం శివయ్యకు సమ్మెక్య జిల్లా అధ్యక్షురాలు జానకి, సమైక్య సిబ్బంది సీసీలు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో ఏపిఎం శివయ్య మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ను డ్వాక్రా మహిళలకు వివరిస్తానని సంఘాలలో నగదు రికవారిపై దృష్టి పెట్టాలని అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలు సభ్యులు నగదురహిత లావాదేవులపై పూర్తి దృష్టి సాధించాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

# పరిగి అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య డిమాండ్



పరిగి, ఆగష్టు 22 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణంలో అడ్డా కార్మికులు సమస్యల పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి పట్టణంలో అనేక సంవత్సరాలుగా అనేక వందల మంది గ్రామీణ ప్రాంతాల నుండి పనికొరకు పరిగి అడ్డాపైకి వచ్చి అక్కడి నుండి వివిధ రకాల పనులు చేయడానికి లేబర్ అడ్డా దగ్గరికి వస్తున్నారని, వందల మంది కార్మికులు రోజు అనేక వివిధ రకాల పనులు చేయడం వల్ల ప్రభుత్వానికి టాక్స్ రూపంలో లక్షల రూపాయలు ఆదాయం వస్తున్న ప్రభుత్వము మరియు పరిగి మునిసిపల్ అధికారులు అడ్డ కార్మికులను, వారి సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు.

కార్మికుల అడ్డా దగ్గర కనీసం మహిళా కార్మికులకు మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే పరిగి మున్సిపల్ కమిషనర్ స్పందించి పరిగి లేబర్ అడ్డా దగ్గర మూత్రశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. త్రాగునీరు ఏర్పాటు చేయాలని, అడ్డపై కార్మికులు కూర్చోవడానికి సౌకర్యాలు కల్పించాలని, కార్మికుల



నూతనంగా అడ్డాను చూపించాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కొంతమంది మహిళలను పనులు తీసుకుపోయి అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అనేకమంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ నమోదు చేసుకోలేదని, అందుకని తక్షణమే జిల్లా లేబర్ అధికారులు స్పందించి ప్రతిభన నిర్మాణ కార్మికునికి ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తక్షణమే అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. అనంతరము నూతన అడ్డ కార్మికుల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం. డి హబీబ్, ఎహ్. సత్యయ్య, రఘురామ్, కార్మికులు రమేష్, బాబాయ్య, నర్సిములు, శ్రీను, జగదీష్,లక్ష్మి, అనిత, లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పని సరిగా ఉండాలి

### మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి





మోమిన్ పేట్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి మోమిన్ పేట్ మండల కేంద్రంతో పాటు మేకవనంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పనుల జాతర అనే కార్యక్రమాన్ని ప్రారంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇనుకుడు గుంత తప్పనిసరిగా తవ్వుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ కార్యక్రమాన్ని ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ పనులను చేపట్టాల్సి వస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకుడు గుంతలు. మరుగుదొడ్ల నిర్మాణం. పశువుల పాకలు. మొదలైన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు, ఉపాధి హామీ సిబ్బందికి ఉత్తమ కార్మికులకు సన్మానంచారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ సదానందం. ఎంపీడీవో విజయలక్ష్మి. ఏపీవో శంకరయ్య. ఈసీ వికాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్. పంచాయతీ కార్యదర్శులు సుగుణ. స్వప్న. అన్నపూర్ణ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజుద్దీన్. చంద్రకాంత్. సోమారపు రవి. వెంకటేష్. ప్రవీణ్ కుమార్. బాలరాజ్. రాళ్లగుడుపల్లి లక్ష్మయ్య పంచాయితీ సిబ్బంది. ఉపాధి హామీ సిబ్బంది. ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయి

### ఎంఈఓ బి మల్లేశం



మోమిన్ పేట్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి చదువుతోపాటు క్రీడలు అత్యంత ప్రధానమైనదని ఎంఈఓ బి మల్లేశం అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో క్రీడా పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని ప్రతి విద్యార్థి ఆటపాటలలో ఆరి తేరి ఉండాలని ప్రతి విద్యార్థి క్రీడలో పాల్గొని దృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని కలగజేసుకోవాలని అన్నారు విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికి తీయాలంటే పాఠశాలలో ఉన్నప్పుడు విద్యార్థి యొక్క స్కిల్స్ చాకచక్యంగా బయటికి తీయవచ్చు అని అన్నారు ప్రతి విద్యార్థిలో ఏదో ఒక కల కలిగి ఉంటారని వారి నైపుణ్యం విద్యార్థులకు తెలియదని వాళ్లు చెరుకుతనముతో ఆడినప్పుడు పాడినప్పుడు వారి యొక్క కిల్స్ బయటికి వస్తాయని అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులైనని అన్నారు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విద్యార్థులకు విద్య నేర్పినప్పుడు ఉపాధ్యాయులను ఎల్లవేళలా గుర్తుంచుకుంటారని ఉపాధ్యాయుని విలువ చాలా గొప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు



# దొంగతనం కేసులో నిందితుల అరెస్ట్

**యాలాల్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి**
తేదీ 19-08-2025 నాడు రాత్రి సమయం లో మండల పరిధిలోని సంగెమ్ కుర్దు గ్రామ శివారులోని సంగమేశ్వర దేవాలయం మరియు శని శని శనేశ్వర దేవాలయంల యొక్క ద్వార తాళంను పగలగొట్టి, గుడిలోకి చొరబడి టెంటు కట్టుటకు ఉపయోగించే ఐరన్ రాడ్ ను, మరియు వంట చేయుటకు ఉపయోగించే గంటే ను ఉపయోగించి దేవుడి హుండీ(గల్లాను) పగలగొట్టి అందులో గల 20వేల రూపాయలు దొంగలించుకున్న అనంతరం మరల శనీశ్వర ఆలయంలోకి వెళ్లి దేవాలయ ద్వారం యొక్క గిల్స్ విరకొట్టి ఆలయంలోకి ప్రవేశించి అందులో గల హుండీను పగలగొట్టి అందులో ఉన్న పదివేల రూపాయలను తీసుకొని పారిపోయినారు అనే దరఖాస్తుపై కేసు నమోదు చేసివి చారణలో భాగంగాయాలాల్ పోలీస్ సిబ్బంది మరియు తాండూర్ రూరల్ సీఐ మరియు వారి టీం అందరూ శ్రమించి కేసు చేదించి నిందితులని పట్టుకోవడం జరిగిందని డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు.

సంగమేశ్వర ఆలయం మరియు శనీశ్వర ఆలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల వివరాలు

1 బోయిని హరీష్. బోయిని బుగ్గప్ప, : 20 , కులం: ముదిరాజ్, వృత్తి: లేబర్, నివాసము: యాలాల్ గ్రామము మరియు మండలం, 2.




ఉప్పరి అరవింద్ లక్ష్మణ్, ు: 20, కులం ఉప్పరి, వృత్తి: ఎలక్ట్రిషియన్, నివాసం: యాలాల్ గ్రామము మరియు మండలం. అను ఇద్దరూ గ్రామానికి చెందిన వీరిద్దరూ స్నేహితులు వీరిద్దరి ఎటువంటి పనులు చేయకుండా గ్రామం లో మరియు చుట్టుపక్కల మద్యం సేవిస్తూ ఎటువంటి పనిచేయకుండా వ్యసనాలకు అలవాటు పడినారు వీరిద్దరూ ఎలాగైనా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో సంగమేశ్వర దేవాలయం నందు దొంగతనం చేయాలని నిర్ణయించుకొని తేదీ 19 నాడు ఎవరూ లేనిది చూసి వీరిద్దరూ ఒక సుత్తి తీసుకొని సంగమేశ్వర దేవాలయం వద్దకు వెళ్లి అక్కడ దేవాలయం యొక్క గేటు తాళమును పగలగొట్టి లోపలికి ప్రవేశించి అక్కడ గుడిలో గల కట్టే ఐరన్ రాడు మరియు వంట వండుటకు ఉపయోగించే గరిటను తీసుకొని అక్కడున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసి హుండీని పగలగొట్టి అందులోని 20000 డబ్బులు తీసుకొని అక్కడినుండి శనేశ్వరాలయం ఒక గ్రిల్ పగల కొట్టి లోపలికి ప్రవేశించి అక్కడ ఉన్న ఉండిని పగలగొట్టి అందులో ఉన్న పదివేల రూపాయలు తీసుకొని ఇద్దరు కలిసి హైదరాబాద్ భారీ పోయినారు. అక్కడ వారి వద్ద ఉన్న డబ్బులను ఖర్చు చేసి మిగతా డబ్బులతో 22 వేల రూపాయలు తో అహుజా కంపెనీ ఆమ్లిఫైర్ కొనుగోలు చేసినారు వీరిని యాలాల పోలీస్ మరియు సిఐ మరియు వారి బృందం చాకచక్యముతో వారిరువురిని పట్టుకొని విచారించగా వారు నేరాన్ని ఒప్పుకొని వారి వద్ద ఉన్నటువంటి ఆమ్లిఫైర్ చూపించగా దానిని స్వాధీనం పరుచుకున్నామన్నారు.

# ఇందిరమ్మ నమూనా ఇల్లు నాణ్యత లేకుండా కడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్,**





**ధారూర్ ఆగస్ట్ 22(ప్రజా జ్యోతి)**
మండలం కేంద్రంలో ఇందిరమ్మ నమూనా ఇల్లు కడుతున్న కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని వికారాబాద్ సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇల్లు నమూనాలో సిమెంట్ సక్రమంగా వాడలేదని దర్వాజాలు, కిటికీలు,సిమెంట్ చౌకట్లు ఏర్పాటు చేశారని అవి నాణ్యత లోపించింది గోడలకు సిమెంట్ గోడలు దర్వాజాలు సక్రమంగా లేదని గట్టిగా వానగాలికి పడిపోయే పరిస్థితి ఉందని వికారాబాద్ జిల్లా కలెక్టర్,మండల అధికారులు తక్షణమే ఇందిరమ్మ నమూనా ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి నాణ్యతగా ఉండేందుకు చర్యలు చేపట్టాలని లేనిచో ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వానికి హేచ్చరించారు,ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కిష్టప్ప,రవీంద్ర, శ్రీకాంత్, లక్ష్మయ్య,శ్రీనివాస్, యాదయ్య,సత్తయ్య, లాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరం.




**తిరుమలగిరి ఆగష్టు 22 (ప్రజా జ్యోతి)** నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని119వ డివిజన్ ఓల్డ్ బోయినిపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి,బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి అన్నారు.ఓల్డ్ బోయినిపల్లి డివిజన్ సిండికేట్ బ్యాంక్ కాలనీలో బ్రహ్మకుమారి సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రాజమాత స్నేహమయి ప్రకాశమణి దాదిదిజీ 18వ స్మృతి దినం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాదీజీ ఉమ బెహన్ ఆహ్వానం మేరకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన బ్రహ్మకుమారీ సోదరీ మణుల మాతాజీల ఆశీర్వాదం తీసుకుని,రక్తదానం చేసిన దాతలకు మెమెంటోలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు జ్ఞానాల కంటే ఆధ్యాత్మిక జ్ఞానం ఎంతో విలవైనదని,గొప్పదని అన్నారు.ప్రతి మనిషి దైనందిక జీవితంలో యోగా,ఆధ్యాత్మిక చింతన ద్వారా ప్రతి ఒక్కరికి ఆనందమైన జీవితాన్ని పొందే అవకాశం లభిస్తుందని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో రమేష్, అరుణ్, తిరుపతి,మనోజ్ యాదవ్,మహేష్,గిరి,లాల్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# "పనుల జాతర"తో పల్లెలలో నూతన పనులకు శ్రీకారం

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎంపి కరీం**

**పరిగి, ఆగష్టు 22 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి ఉపాధి కల్పన పల్లెలలో మాలిక వసతులు విస్తరణ లక్ష్యంగా దీనిలో భాగంగానే శుక్రవారం పనుల జాతర కార్యక్ర మంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఎంపి కరీం, పరిగి మండలంలోని మాదారం, పేట మాదారం, పోల్కంపల్లి, గ్రామాలను సందర్శించారు. దీనిలో భాగంగా గ్రామాలలో పశువుల పాక, మ్యాజిక్ సోక్ పిట్స్, పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పల్లెలలో ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణ అభివృద్ధి బాటలో ఈ పనుల జాతర కీలక మైలు రాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈ పనుల జాతరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు అమలు చేయనున్నారని అని తెలిపారు. పశువుల పాకలు, చెక్ డ్యాములు, గొర్రెల షెడ్లు, గ్రామీణ రహదారులు, అంగన్వాడి



గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, పాఠశాల మరుగుదొడ్డి వంటి పనులను చేపట్టనున్నారు. ఈ పనుల జాతర పల్లెలో పల్లెల్లో ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా జల సంరక్షణ, వ్యవసాయ అభివృద్ధి, జీవన ప్రమాణాల పెరుగుదలకు దోహదం చేస్తుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో శంకుస్థాపనలు భూమి పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# బషీరాబాద్ మండల కేంద్రంలో బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**సేవ్ హైదరాబాద్ -చలో సెక్రట్రియేట్**



**బషీరాబాద్ ఆగష్టు 22 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికి రెండు సంవత్సరాల దగ్గరికి వస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపు మేరకు హైదరాబాద్ లో అక్కడీ రోడ్ల పరిస్థితి అధ్వాన ంగా మరియు లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారి ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో చలో సెక్రటేరియట్ ముట్టడికి పిలుపు ఇవ్వడం జరిగిందిఇందులో భాగంగా ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న బిజెపి నాయకులుబిజెపి బషీరాబాద్ మండల అధ్యక్షులు జగన్ ముదిరాజ్ ,వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు గిర్జాపురం రాఘవేందర్, సీనియర్ నాయకులు రాజ్ కుమార్ కులకర్ణి, యువమోర్చా నాయకులు ప్రశాంత్ కౌరీ తదితర నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.

**స్వస్థిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వవసునామ సంవత్సర శ్రావణ బహుళ అమావాస్య, శనివారం. ది . 23/08/2025 రోజు శని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని**



**మోమిన్ పెట్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి** ఎన్కతల (ఏనుగుతల) క్షేత్రం లో హంసారుడుడై, భక్తుల కష్టాలు,బాధలు దూరం చేస్తూ, కోరుకున్నవారికి కొంగు బంగారంగా నిలిచి, ప్రసన్నవదనుడై, కొండంత అండగా వెన్నంటే నిలిచి భక్తులను కాపాడుతున్న శ్రీ శనైశ్చర స్వామి కి ప్రత్యేక పూజలు అలంకారాలు జరపబడతాయి.. ఈ అమావాస్య రోజు శనిదేవుని సేవించిన, పితృదేవతల అనుగ్రాన్ని ప్రసాదించి.. కష్టాలను దూరం చేసి ముక్తిని ప్రసాదిస్తాడు.. కావున భక్తులెల్లరు స్వామి సేవలో పాల్గొని తరించగలరని మనవి

## పారిశుధ్య నివారణకు ఈవి వాహనాలు ఉపయోగపడుతున్నాయి




**తిరుమలగిరి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)** తాడ్‌బంద్‌లో కబీరా మొబిలిటీ ఈవి 2వీలర్స్ షోరూం ను మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేటి యువత ఈవి వాహనాల వాడకం వలన పెట్రోల్ డీజిల్ కొరత తగ్గుతుందని అన్నారు.ముఖ్యంగా ఈ వాహనాల వల్ల పారిశుధ్య నివారణకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్,బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి,మాజీ సభ్యుడు పాండు యాదవ్,బోయినపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్,నాయకులు పనస సంతోష్,శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 25న ఇందిరాపార్క్ ధర్నా చౌక్ కు గ్రామ గ్రామాన బీసీ దండు కదలాలి

**సత్యాగ్రహ దీక్షను సక్సెస్ చేద్దాం : ఇందిరాపార్క్ కు బీసీలు కదం తొక్కాలి**

**బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా.దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికలల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఆగస్టు 25 తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను బీసీ కులాల ప్రజలందరూ విజయవంతం చేయాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాల నుంచి బీసీలు దండు కదిలి ఇందిరాపార్క్ ధర్నా చౌక్ కు బయలు దేరుతారన్నారు. సత్యాగ్రహ దీక్షను బీసీ ప్రజానీకం విజయవంతం చేయాలని కోరారు.

### భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపు మేరకు

# సేవ్ హైదరాబాద్

**వేలాది పోలీసులతో సెక్రటేరియట్ నలుమూలల పహారా**

**ఎక్కడిక్కడ అరెస్టుల పర్వం**

**ప్రభుత్వం ఇకనైనా మేలుకుని ప్రజా సమస్యలపై, ప్రజలకు అందే సేవలపై దృషి పెట్టాలి**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 22 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపుమేరకు సేవ్ హైదరాబాద్ పేరుతో నిర్వహించిన సెక్రటేరి యట్ ముట్టడి కార్యక్రమం లో పాల్గొనేం దుకు భారీ సంఖ్యలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ శ్రేణులతో తరలివెళ్లిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలిం గంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ను అరెస్ట్ చేసిన పోలీసులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజా పాలన అని మాయమాటలు చెప్పి మోసం చేస్తూ సెక్రటేరియట్ నలుమూలల పోలీసులతో పహారా కాస్తూ,ఎక్కడిక్కడ అరెస్టుల పర్వం కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నియంతలా వ్యవహరి స్తుందని దుయ్యబట్టారు, జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యమైందని,మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే ఉందన, అధికారులతో సమీక్ష చేసి ప్రజల గురించి ఆలోచన చేసిందే లేదన్నారు,ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే మొన్న రామంతాపూర్ లో కరెంట్ షాక్ తగిలి 5 మంది, బండ్లగూడా లో ఇద్దరు చనిపోయేవారా అని ప్రశ్నించారు.జిహెచ్ఎంసి పరిధిలో వారి శాఖల పరిస్తితి అధ్వానంగా ఉందని,విద్యుత్ శాఖ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది, కరెంట్ ఎప్పుడూ వచ్చిద్దో, ఎప్పుడూ పోయిద్దో తెలియని పరిస్థితి ఉందన్నారు,కరెంట్ స్థంబాల ఏర్పాటు చేసి వాటి నిర్వహణ ,ప్రజల ప్రాణాలు గాలికి వదిలేశారు, వర్షాకాలంలో ఎక్కడపడితే అక్కడ నీళ్ళు నిలవడం, రోడ్లు కొట్టుకుపోవడం, గుంతలు ఏర్పడి ప్రజల ఇబ్బందులు పడుతున్నారు,శానిటైజేషన్ ఐతే మరీ దారుణం ,ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, డంపింగ్ యార్డులు, ప్రజల ఆరోగ్యం గాలికి వదిలేశారు, టౌన్ ప్లానింగ్ అధికారులు, కబ్జాదారులు ఒక్కటై వీళ్లే పర్మిషన్లు ఇచ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టిస్తున్నారని అన్నారు, నాళాల విస్తరణ లేదు, ఆక్రమణలను తొలిగించేది లేదన్నారు, రోడ్లపై నీళ్ళు నిలవడం ఆగేది లేదు, ట్రాఫిక్ సమస్యలు తీరేది లేదని ఎద్దేవా చేశారు, ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం లేదూ, తీసుకున్నా స్పందన లేదన్నారు, , పన్ను వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజలకు అందించే సేవలపై మాత్రం లేదని, ప్రభుత్వాన్ని ,అధికారులను ప్రశ్నించడం మన హక్కు అని , ప్రభుత్వం , అధికారులు ఏమైనా మార్పులు వస్తాయేమోనని ఒకటిన్నర సంవత్సరం చూసాం ఇక అధికారులను, ప్రభుత్వాన్ని పని చేయించేలా ఒత్తిడి తెచ్చే సమయం ఆసన్నమైందన్నారు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, కృష్ణంరాజు సీతారామ రాజు,గోపాలరావు,వంశీ రెడ్డి, నరేందర్ యాదవ్,జితేందర్,శివ సింగ్, లక్ష్మణ్,పట్టాభి రామ్,నవీన్ రెడ్డి, రాము, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కీ గౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొంద గలుగుతున్నారు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ స్టార్ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు తమ ఆర్థిక ఇబ్బందుల రిత్యా మధుయాష్కీ సంప్రదించగా స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని చంపాపేట్ డివిజన్ లక్ష్మీ గణేష్ నగర్ కాలనీ వాసి జి రవీందర్ కుమారుడు స్టమక్ తో బాధపడుతుండగా డాక్టర్లు వారికి అత్యవసర సేవల నిమిత్తం పేగు ఆపరేషన్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించడం జరిగింది. ఈ యొక్క విషయాన్ని చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ దృష్టికి తెలియపరచడంతో వెంటనే టిపిసిసి చైర్మన్ మధుయాష్కి గౌడ్ వివరించడంతో వెంటనే స్పందించి వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 60 వేలు చెక్కుని మంజూరు చేయడం జరిగింది

సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి.. చెక్కులను ఎల్బీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మధు యాష్కీగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, కొత్తపేట డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, మహిళా నాయకురాలు స్వర్ణ మాధవి, నాయకులు గోపాల్ ముదిరాజ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకే ట్రాఫిక్ ఎసిపి కార్యాలయం ఏర్పాటు

**మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు.**

**ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలి.**

**ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే.**



సికింద్రాబాద్ ఆగష్టు 22 (ప్రజా జ్యోతి) రోడ్డుపై నిరంతరం ప్రయాణం సాగించే ప్రజల సౌకర్యార్థం,రక్షణ కొరకు,ట్రాఫిక్ నియమ నిబంధనల పట్ల అవగాహన కల్పించడానికే ట్రాఫిక్ ఎసిపి కార్యాలయం ఏర్పాటు చేసినట్లు ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే అన్నారు.శుక్రవారం కారానాలో నార్త్ జోన్ ట్రాఫిక్ ఎసిపి కార్యాలయం డిసిపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని,అదేవిధంగా 18ఏళ్లలోపు వారు వాహనాలు నడిపినప్పుడు పట్టుబడినట్లైతే వారిపై కేసులు నమోదు చేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ లు నిర్వహిస్తామని తెలిపారు.పిల్లలను డ్రైవ్ చేయమని ప్రోత్సహించే తల్లిదండ్రులు కోర్టులో అభియోగాలు ఎదుర్కొంటు కోర్టుల చుట్టు తిరగాల్సి వస్తుందని,అంతేకాకుండా వారి వాహన రిజిస్ట్రేషన్ లు రద్దు చేయవచ్చని తెలిపారు.ట్రాఫిక్ కూడళ్లలో రాంగ్ సైడ్ డ్రైవింగ్,మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల 2వసారి నేరం చేసిన వారు పట్టుబడినట్లైతే జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు.వర్షాకాలంలో ప్రజలు రోడ్లపై సమస్యలను ఎదుర్కోకుండా ఉండటానికి,సురక్షితమైన డ్రైవింగ్ కోసం ట్రాఫిక్ పోలీస్ ప్రత్యేక బృందాలు యంత్రాలతో నీటి ఎద్దడిని తొలగిస్తాయని తెలిపారు.గణేష్ పండుగ సురక్షితమైన విగ్రహ తరలింపు కోసం విద్యుత్ పంపిణీ,జిహెచ్ఎంసి,కంటోన్మెంట్‌తో సమన్వయం చేసుకోవాలని గణేష్ మండపాల నిర్వాహకులను కోరారు.నిమజ్జన సమయంలో విగ్రహాలను సుదూర ప్రాంతాలకు తీసుకు వెళ్లకుండా సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేయాలని,ధ్వని కాలుష్య ప్రమాదాలు,వినికిడి,గుండె సమస్యలు వంటి ఆరోగ్య సమస్యల కారణంగా డిజెలకు అనుమతి లేదని,శబ్ద ధ్వని కాలుష్య సమస్యను సృష్టించవద్దని ప్రజలను కోరారు.



అదేవిదంగా నార్త్ జోన్ ఎసిపి కార్యాలయం ప్రజల అవగాహన కోసం కమిషనర్ ఆఫ్ పోలీస్ అనుమతితో కొత్త అవెంజర్ బైక్‌ను ప్రారంభించింది.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి వేణు గోపాల్,ఎసిపి శంకర్ రాజు,సిఐ మధుబాబు,పలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్‌కు ఘన నివాళి

**ఉప్పల శ్రీనివాస్ గుప్తా..**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

తొలి తరం జర్నలిస్టు షోయబుల్లా ఖాన్ కు రాచకొండ ప్రెస్ క్లబ్, ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రింగ్ రోడ్ లో జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రదేశ్ కాంగ్రెస్ నాయకుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు షోయబుల్లాఖాన్ దిక్సూచిగా చేసుకోవాలని, ఆయన ఆశయాలకి అనుగుణంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రెస్ క్లబ్స్ అధ్యక్షుడు అశోక్ గౌడ్ పొట్లపల్లిని, ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ ను అభినందించారు. అశోక్ గౌడ్ పొట్లపల్లి మాట్లాడుతూ తొలితరం జర్నలిస్టుగా పేరొందిన షోయబుల్లాఖాన్ మహబూబాబాద్ నుండి హైదరాబాద్ పట్టణానికి వచ్చి సమసమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకున్నారని మొదట షోయబ్ 'తేజ్ 'ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా నిరంకుశ నిజాం ప్రభుత్వం, అతని




తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచకాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించారని,ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం లో చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు.తేజ్ పత్రిక తర్వాత మందుముల నర్సింగరావు ఆధ్వర్యంలో వెలువడుతున్న 'రయ్యత్' అనే ఉర్దూ దినపత్రికలో చేరి పాలకవర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడని,కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను కూడా మూసివేయించింది. తన భార్య, తల్లి ఆభరణాలు అమ్మి 'ఇమ్రోజ్' అనే ఉర్దూ పత్రికను ప్రారంభించారని 'ఇమ్రోజ్' అంటే 'నేడు' అని అర్థం. 'ఇమ్రోజ్' దినపత్రిక తొలి సంచిక 1947 నవంబరు 1 వ తేదీన వెలువడి, నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని ఆయన సంపాదకీయాలలో పేర్కొన్నాడు. 'పగటి ప్రభుత్వం – రాత్రి ప్రభుత్వం' పేరుతో 1948 జనవరి 29 న ఒక వ్యాసంలో ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థపై ఎందుకు నిషేధం విధించదుహౌ అంటూ తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించాడు. తాబేదారులైన ఖాసీం రజ్వి సేనలు ఆయనను ఆగస్టు 22 1948న అంతమొందించారని అన్నారు.. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పర్వతాలు నంబి, రామకృష్ణ గౌడ్ మాదగోని,లక్ష్మీనారాయణ గౌడ్ బోయపల్లి, బట్టు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని షోయబ్ అమర్ రహే నినాదాలతో ఘన నివాళులర్పించారు.

## వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి






కేశంపేట ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కేశంపేట సిఐ నరహరి అన్నారు కేశంపేట మండల కేంద్రంలోని బిఎస్వై గార్డెన్ లో శుక్రవారం సమావేశం నిర్వహించారు కేశంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వహకులతో సమావేశం నిర్వహించి రాబోయే వినాయక చవితి సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు భద్రత చర్యలపై సూచన చేశారు ఈ సమావేశానికి ఎంపీడీవో కిష్టయ్య ఎమ్మార్వో అజాం హాలీ హాజరై వినాయక చవితి వేడుక లు శాంతియుత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని కోరారు వినాయక మండప నిర్వహకులు పోలీసులకు ముందస్తు సమాచారం అందజేయాలని అలాగే మండపంలో ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా కోసం నాణ్యమైన కరెంటు వైర్లను వినియోగించాలని భద్రతలో భాగంగా గణేష్ నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించే ప్రధానమైన పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై రాజకుమార్ ఆయా శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు

## రాయల్ ఎన్ ఫీల్డ్ 'ది న్యూ సిటీ ప్లస్ మొబిలిటీ బ్రాండ్ ఫ్లయింగ్ ఫ్లీ' ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి) : ఢిల్లీ, లండన్, ముంబై, బెంగళూరులో అత్యున్నత స్థాయి ప్రదర్శనలతో గుర్తింపు పొందిన, రాయల్ ఎన్ ఫీల్డ్ ఆమోదించిన సిటీ ప్లస్ మొబిలిటీ బ్రాండ్ ఫ్లయింగ్ ఫ్లీ, దాని మొదటి ఎలక్ట్రిక్ మోటర్ సైకిల్, క్లాసిక్- స్టైల్డ్ ఫ్లయింగ్ ఫ్లీ సీ–6 అధికారికంగా హైదరాబాద్ లో అడుగు పెట్టాయని రాయల్ ఎన్ ఫీల్డ్ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్లయింగ్ ఫీ యొక్క హైదరాబాద్ షోకేస్ ఆగస్ట్ 23న ఉదయం 11 నుండి సాయంత్రం 4 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ షోకేస్ డిజైన్, సాంకేతికత, సృజనాత్మక అందించిందన్నారు. వైవిధ్యమైన దృశ్య కథకుడు వెంకట్ గొడ్డం, ఫోటో గ్రాఫర్ అక్షయ్ రావులు చేసిన ప్రదర్శన సహజ భావోద్వేగాన్ని అద్భుతమైన దృశ్యంతో సమతుల్యం చేసిందన్నారు. నేడు మార్కెట్లో ఈ అధునాతన గిర్డర్ ఫోర్ ను కలిగి ఉన్న ఏకైక మోటర్ సైకిల్ ఎఫ్ఎఫ్ సీ–6 అని తెలిపారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యకర్తల సమావేశంను

# విజయవంతం చేద్దాం

**రవీందర్ యాదవ్**

**ఆదివారం మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో సమావేశం**

**ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక**

**పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని యువనేత రవీందర్ యాదవ్ పిలుపు**



శేరిలింగంపల్లి,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంకు గులాబీ సైనికులు పెద్ద ఎత్తున తరలి రావాలని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ కోరారు. ఆదివారం మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో పెద్ద ఎత్తున ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నట్లు స్పష్టం చేశారు. శేరిలింగంపల్లిలోని ఉద్యమ కారులు,యువజన నాయకులు,పార్టీ కార్యకర్తలు,విద్యార్థి నేతలు, మహిళా సోదరీమణులు,గులాబీ సైనికులు భారీ సంఖ్యలో తరలి రావాలని రవీందర్ యాదవ్ కోరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని.. పార్టీ బలోపేతం గురించి చర్చిస్తారని తెలిపారు.నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు అంతా పాల్గొని సత్తా చాటాలని రవీందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.రానున్న రోజుల్లో మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ నాయకత్వంలో కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బలమైన పోరాటం చేస్తోంది అన్నారు. కొంతమంది పార్టీలు మారినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టం లేదు అన్నారు. శేరిలింగంపల్లిలో నిర్వహించ తలపెట్టిన సమావేశంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి అని రవీందర్ యాదవ్ ప్రత్యేకంగా కోరారు. మియాపూర్,మాదాపూర్, చందా నగర్,హాఫీజ్ పేట్,లింగంపల్లితో పాటు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు కదిలి రావాలి అని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

## బి టి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్





ఘట్ కేసర్, ఆగస్ట్ 21(ప్రజా జ్యోతి ) ఘట్ కేసర్ మున్సిపాల్ ప్రధాన రహదారి పై వేస్తున్న బి, టి, రోడ్డును మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పరిశీలించారు, ఆమె మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ పరిధిలో నూతనంగా వేస్తున్న బి, టి, రోడ్డు పనులు పరిశీలించడం జరిగిందని సంబంధిత కాంట్రాక్టర్ ను అదేవిధంగా రోడ్డు మరమ్మతుల పనుల వలన దుమ్ము దులితో ప్రజలకు తీవ్ర ఇబందిగా ఉందని అధికారులకు రోడ్డు పనులు అతి త్వరలో పూర్తి చేయాలనీ కోరినట్లు తెలిపారు, అదేవిధంగా రానున్న రోజుల్లో ఘట్కేసర్ మున్సిపాలిటీ లో ప్రజలు రోడ్డు పై ప్రయాణించే ప్రయాణికులకు మరియు పాదాచారులకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతూ జెర్మనీ టెక్నాలజీ తో రోడ్డు పనులు అతి వేగంగా జరుగుతున్నవన్నారు, దీనికి ప్రజలు అందరు సహకరించాలని వివరించారు,ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్ , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు




యాచారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి): వసతి గృహంలో ఉంటూ తప్పిపోయిన వ్యక్తిని పెట్రోలింగ్ పోలీసులు దగ్గరికి తీసి విచారించారు. శుక్రవారం ఉదయం 9:30 కు పెట్రోల్ మొబైల్ పోలీసులు విధులు నిర్వర్తిస్తుండగా యాచారం బస్ స్టాప్ వద్ద ఇటు అటు సంచరిస్తున్న ఓ 10 ఏళ్ల బాలుడిని పోలీసులు గుర్తించి పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చారు. అనంతరం ఆ బాలుడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కందుకూరు మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన శ్రీను కుమారుడు మణిచరణ్ గా సమాధానమిచ్చాడని చెప్పారు. తను గురుకుల హాస్టల్ లో చదువుకుంటున్నానని అక్కడినుంచి ఎవరికీ చెప్పకుండా ఎవరి అనుమతి లేకుండా బయటికి వచ్చానని సమాధానమిచ్చినట్లుగా పేర్కొన్నారు. అనంతరం బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందజేసి క్షేమంగా వారికి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో విద్యార్థులకు 'షార్క్ ట్యాంక్' కార్యక్రమం



హైదరాబాద్, ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి) : విద్యార్థులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించడానికి ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ శుక్రవారం 'షార్క్ ట్యాంక్' కార్యక్రమాన్ని నిర్వహించింది. న్యాయ నిర్ణేతలుగా మిర్ అలీ, డా.సౌజన్య కొనుడుల, కమల్ కృష్ణన్ వ్యవహరించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఆవిష్కర్తలు, సమస్య పరిష్కారకర్తలుగా ఆలోచించేలా ప్రేరేపించింది. వ్యాపారం ఆవిష్కరణలలో వారి గొప్ప నైపుణ్యాన్ని అందించారు. డైరెక్టర్ ప్రార్థన మణికొండ, కరెస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రమన్‌జుల, ప్రిన్సిపల్ సి.హెచ్.రేఖారావు లతో పాటు ప్రోగ్రామ్ మేనేజర్లు, కో-ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. మొత్తం 13 బృందాలు జూనియర్, సీనియర్ కేటగిరీలలో పాల్గొన్నాయి. రోజువారీ సమస్యల పరిష్కారాల నుండి సాంకేతిక పురోగతి వరకు వినూత్న ఆలోచనలను ప్రదర్శించాయి. యువ మేధావులు చూపిన సృజనాత్మకత, పరిశోధన, కృషి షార్క్‌లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో ఫైనాన్షియల్ లిటరసీ వీక్ మార్కెట్లు, వ్యాపార ప్రణాళిక, పిచింగ్ నైపుణ్యాలపై విద్యార్థులకు సెషన్‌లు ప్రోగ్రామ్ మేనేజర్లు మైఖేల్ ఆశిష్, యోగిత లతో పాటు అమీబా ఎడ్యుకేషన్ నుండి సుభా శ్రీనివాస్ నిర్వహించారు. ప్రముఖ స్టార్టప్ వ్యవస్థ టీ-హబ్ లో వారి ఆలోచనలను ప్రదర్శించే అవకాశం ఉందని, ఇది గర్వించదగిన విషయం అన్నారు.

## ఘనంగా విశ్వ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు

**ఫౌండర్ చైర్మన్ బొగ్గరపు బ్రహ్మనందం**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి విశ్వజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నాంపల్లి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించినారు వివిధ నైపుణ్యాలలో రాణించిన వారిని గుర్తించి వారి ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలు అందించారు బుల్లితెర ఆర్టిస్టులు విద్యారంగానికి వైద్య రంగానికి ఉత్తమ రైతులకు వివిధ రంగాలలో మంచి గుర్తింపు పొందిన వారికి అరుదైన గౌరవం ఈ విశ్వజనని ఫౌండేషన్ వారు అవార్డ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మనందం మాట్లాడుతూ ప్రతిభ కలిగిన వారు ఎవరికైనా మా ఫౌండేషన్ నుండి ప్రతిభా పురస్కారాలు ఉంటాయని తెలియజేశారు ఇది నిరంతరం కొనసాగుతూ ఉంటుందని అన్నారు ముఖ్య అతిథులుగా వాసవి సేవా కేంద్రం అధ్యక్షులు కోలూపూరి రమేష్ సినీ నటులు బాలాజీ రాగిణి వైస్ చైర్మన్ కిరణ్ కుమార్ గుండా సీతారామాంజనేయులు సునీత రెడ్డి పసుమర్తి జ్యోతి రత్నకుమార్ అనితారెడ్డి సుప్రియ సృజన రమేష్ కుమార్ మురళీకృష్ణ కోట వాణి సుబ్బారావు విజయ రంగోలి గంట పిచ్చయ్య అప్పారావు జబర్దస్త్ బత్తుల మురళి శ్రీమాన్ వేణు శ్రావణ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో పౌష్టిక ఆహారమే కరువా..?

**ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్....**

**పొద్దుటూరు పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన నాని భాను ప్రసాద్.....**





శంకర్ పల్లిబీ ఆగస్టు 22. (ప్రజా జ్యోతి) శుక్రవారం రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం ప్రొద్దుటూరు గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం సమయంలో ఎమ్మెస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాని భానుప్రసాద్, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి, సమస్యలు తెలుసుకున్నారు. సరైన మౌలిక వసతులు లేవని పరిసరాలు శుభ్రంగా ఉంచాలని పాఠశాల చుట్టూ గడ్డితో కూడి ఉందని అసలే వర్షాకాలంతో పాములు ఇతర కీటకాలు వచ్చే అవకాశం ఉందని వాటిని వెంటనే శుభ్రపర చాలని డిమాండ్ చేశారు, ఉన్నత పాఠశాలలో బారుల బాత్రూంలో లేవని, ప్లే గ్రౌండ్లో వర్షం కారణంగా చిన్న చిరుజల్లు వచ్చిన నీళ్లు నిలుస్తున్నాయని, వాటి పై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉన్న, వారిని ఏ బదిలీ రసీదు లేకుండానే ఎంఈఓ తనకు అనుగుణంగా ఉపాధ్యాయులను బదిలీలు చేసుకుంటూ ఇదేచ్ఛగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రొద్దుటూరు గ్రామంలోని పాఠశాలలో బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుని ఎంఈఓ ఎటువంటి బదిలీ లేకుండా వేరే పాఠశాలకు పంపారని తెలిపారు. వారిని వెంటనే తన పాఠశాలకు పొద్దుటూరు పాఠశాలకు రప్పించాలని లేని పక్షాన వారిపై వేటు తప్పదని, హెచ్చరించారు. పాఠశాలల్లో మౌలిక వసతులను పట్టించుకోకుండా పాఠశాలల్లో డెవలప్మెంట్ ఫండ్ వేరే ఇతర ఇతర వ్యవహారాలకు ఉపయోగిస్తున్నట్లు ఆరోపించారు. అలాగే మధ్యాహ్న భోజనంలో పౌష్టిక ఆహారం ఉండట్లేదని, వారికి అక్షయపాత్ర రాకముందు వారంలో రెండు గుడ్లు ఒక అరటిపండు ఉండేవని వాటిని ఇప్పుడు ఇవ్వట్లేదని తెలిపారు, విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించడంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బహదురుపల్లి కాలనీల్లో అభివృద్ధి పనులపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఆగస్టు 22(ప్రజా జ్యోతి)దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి 13వ వార్డు స్మశాన వాటిక మరియు వినాయక నగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని స్థానిక కాలనీ వాసులు ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మరియు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి , సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితంగా అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు ఎండి సలీమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగభూషణం, గణేష్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నూతన పదవి బాధ్యతలను స్వీకరించిన పోచారం కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఘట్ కేసర్, ఆగస్ట్ 21 ఘట్ కేసర్ మండల పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని నూతన పదవీ బాధ్యతలను చేపట్టిన కమిషనర్ నిత్యానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, గ్రామ అభివృద్ధిలో ముందుండి నడిపించి అక్రమాలకు తావు లేకుండా, పోచారం



మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ఆదర్శప్రాయంగా జిల్లావ్యాప్తంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు,

ఈ కార్యక్రమంలో కర్రే రాజేష్ మండల అధ్యక్షులు బాలగోని వెంకటేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్ మెట్టు గణేష్ జనరల్ సెక్రెటరీ యూసుఫ్, అంజన్ గౌడ్, బద్రి హేమంత్, మల్లికార్జున్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, బద్దం వెంకట్రెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ నరసింహ, విజయ్ రెడ్డి, సిహెచ్ పరమేష్ యాదవ్, ఎర్ర రాజు, శాంత కుమార్, భాస్కర్ రెడ్డి, నరేష్ గౌడ్, సహదేవ్, సగ్గు శీను, లక్ష్మణ్, శ్రీశైలం, దర్శన్, వెంకటరెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్ర మాధవి, వంగాల లక్ష్మి, యూత్ కాంగ్రెస్ వినోద్ మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు,

# లయన్స్ క్లబ్,జెసిఐ వనస్థలిపురం ఆధ్వర్యంలో భారీ జాతీయ పతాకం ర్యాలీ

అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) లయన్స్ క్లబ్, జె సి ఐ వనస్థలిపురం సంయుక్త ఆధ్వర్యంలో 79వ భారత స్వాతంత్ర దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం 2500 అడుగుల పొడవు గల జాతీయ పతాకంతో విద్యార్థులు, పలు విభాగాలకు చెందిన వక్తలు యువకులు పాల్గొని వనస్థలిపురం లోని రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ విచ్చేసి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్, జెసిఐ వనస్థలిపురం ఆధ్వర్యంలో ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ పౌరుల్లో విద్యార్థుల్లో దేశభక్తిని రగిలించేలా ఈ కార్యక్రమం నిలిచిపోతుందన్నారు.దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలను పణంగా పెట్టి తెల్లదొరలను తరిమికొట్టి భారతదేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులను ప్రసాదించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని



నిర్వహించాలన్నారు. వనస్థలిపురం రోడ్డుపై భారీ త్రివర్ణ పతాకాన్ని ర్యాలీగా తీసుకువెళుతూ భారతదేశ గొప్పతనాన్ని నినాదాల రూపంలో ఇవ్వడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్ జె ఎస్ నందకిషోర్, యువ జూనియర్ కళాశాల డైరెక్టర్ నంది కంటి భాస్కర్, వనస్థలిపురం లోటస్ ల్యాప్ స్కూల్ డైరెక్టర్



శ్రీనివాసరెడ్డి, లయన్స్ క్లబ్, జె సి ఐ ఫోనేక్స్ వనస్థలిపురం కమిటీ సభ్యులు, విద్యార్థులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడలను 33 జిల్లాల వారిగా నిర్వహించాలి

**తెలంగాణ పిడి, పిఈటిల అసోసియేషన్**

**రాష్ట్ర స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఉషారాణికి వినతి అందజేత**



**యాచారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** తెలంగాణ పిడి పీఈటిల రాష్ట్ర అధ్యక్షులు పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపకులు, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాబేర్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఉషారాణిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలను ఉమ్మడి జిల్లాల వారీగా కాకుండా 33 జిల్లాల వారీగా నిర్వహించడంతో ఎక్కువమంది పాల్గొనేలా ఎక్కువ మంది విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులకు అవకాశం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఎస్జిఎఫ్ పెండింగ్ నిధులను వెంటనే విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు రాష్ట్రం లో క్రీడలు అభివృద్ధి చెందేలా ప్రైమరీ స్కూళ్లలో పీఈటీల నియామకం చేపట్టేలా విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు. ఉషారాణినీ కలిసిన వారిలో జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామచంద్రుడు, పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, శ్రీనివాస్, వివేక్ తదితరులు. ఉన్నారు.

## కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయాలి

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని కలిసిన**

**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు**



**మహేశ్వరం, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి)** కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అసోసియేషన్ భవిష్యత్ ప్రణాళికలు, కాలనీలో అభివృద్ధి అవసరాలు గురించి ఎమ్మెల్యే తో చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పన్నాల తులసి రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పాలమూరు రాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొత్త రాజేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు పగిళ్ల వెంకటేష్, కోశాధికారి బైకారులు మురళీధర్ రెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన 6 వాగ్దాలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజల సమస్యలపై పోరాడిన గంగాధర్ రెడ్డి ని అరెస్టు చేయడం దారుణం**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 22(ప్రజాజ్యోతి):** ఎన్నికలకు ముందు ప్రజలకు 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా,హైదరాబాద్ లో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహించిన సేవ్ హైదరాబాద్ ఛలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని సెక్రటేరియట్ దగ్గర పోలీసులు అన్యాయంగా అరెస్ట్ చేశారు.ప్రజల తరపున నిజమైన సమస్యలపై పోరాడిన నేతలను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ధోరణి అని స్పష్టంగా బయటపెడుతోందని గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు ఒక్కటి కూడా అమలు చేయలేకపోయిందనీ ఆరోపించారు.రైతులకు సాగునీరు ఇవ్వలేని ఈ సర్కారు, యూరియా కూడా సరఫరా చేయ లేదని,ఇప్పుడు హైదరాబాద్ ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం వారి మూరత్వానికి పరాకాష్ట అని అన్నారు. హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని ప్రపంచస్థాయి నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు ఈ ప్రభుత్వం అడ్డంకిగా మారి, సామాన్య ప్రజలకు శాపంగా మారిందన్నారు. అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ, వర్షాలతో ధ్వంసమైన రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతుంటే, వాటిని పట్టించుకోవడం మానేసి, ఇప్పుడు ఫ్రీ వాటర్ స్కీమ్‌ను కూడా గండికొట్టే ప్రయత్నం చేస్తున్నారనీ విమర్శించారు.

నిరుద్యోగులకు వాగ్దానం చేసిన ఉద్యోగాలు నెరవేరలేదు,పింఛన్లు,రేషన్ పంపిణీలో అవ్యవస్థలు, అవినీతి పెరిగాయనీ దుయ్యబట్టారు. పెట్రోల్, గ్యాస్, కరెంట్ బిల్లుల భారం, ధరల పెరుగుదలతో సాధారణ కుటుంబాలు కృంగిపోతున్నాయి. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదు గృహిణుల కోసం ప్రకటించిన పథకాలు వాయిదా పడుతూ వస్తున్నాయి. దళితుల కోసం ఇచ్చిన హామీలు మాయమాత్రాలుగా మిగిలాయిబీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కల ప్రజలకు కలగానే మిగుస్తున్నారు.

హైదరాబాద్ ప్రజలపై, తెలంగాణ ప్రజలపై మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే గట్టి గుణపాఠం చెబుతారని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ధ్వజమెత్తారు.

# ఏసీబీ వలలో వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్

**వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడులు**

**దుకాణాలు మూసి వెళ్లిపోయిన డాక్యుమెంట్ రైటర్స్**

**వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ రిజిస్ట్రేషన్లు అవినీతిపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)** వనస్థలిపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం పై శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి సోదాలు చేశారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన సోదాల్లో భాగంగా డాక్యుమెంట్ రైటర్స్ తమ దుకాణాలను మూసివేసుకొని వెళ్లిపోయారు. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తమకు వనస్థలిపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో లంచం అడుగుతున్నారంటూ ఫిర్యాదు అందిందన్నారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ లో గల రెండువందల చదరపు గజాల ప్లాటు గల యజమాని తన ప్లాటు రిజిస్ట్రేషన్ కోసం వనస్థలిపురంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చి తన ప్లాటు రిజిస్ట్రేషన్ చేయవలసిందిగా సబ్ రిజిస్టర్ రాజేష్ కుమార్ ను కోరడం జరిగిందని. అందుకు సబ్ రిజిస్టర్ తాను రిజిస్ట్రేషన్ చేస్తానని అందుకు లక్ష రూపాయలు తనకు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు అన్నారు. అందుకు అతను తాను లక్ష రూపాయలు ఇవ్వలేనని 70 వేల రూపాయలు ఇవ్వగలనని అనడంతో సబ్ రిజిస్టర్ సరేనన్నాడు.

శుక్రవారం రోజు సదరు వ్యక్తి 70 వేల రూపాయలు తీసుకొని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రాగా ఆ డబ్బును డాక్యుమెంట్ రైటర్స్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న రమేష్ కు ఇవ్వమని చెప్పాడు. ఆ డబ్బులు తీసుకున్న రమేష్ వాటిని సబ్ రిజిస్టర్ కు అందిస్తుండగా ఇద్దరిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా లంచం అడిగితే 1064 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునన్నారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి అక్రమాలపై కుపి లాగుతామన్నారు.

## ఐసీఎన్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో 23, 24 తేదీలలో

# అతిపెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు

**ఐసీఎన్ ఇండియా,ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే ఆచార్య**

**డెక్కన్ అప్రైజింగ్ 2025' కు హైదరాబాద్ ఆతిథ్యం**







రాజేంద్రనగర్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) అతిపెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు ఈనెల 23, 24వ తేదీలలో శంషాబాద్ లో నిర్వహించనున్నట్లు ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే ఆచార్య తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఈవెంట్ ఇదే కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో నాలుగు వందల మందికి పైగా అథ్లెట్లు దేశ, విదేశాల నుంచి హాజరు కానున్నారని చెప్పారు. ఈ రెండు రోజుల యాక్షన్ ప్యాక్ ఈవెంట్కు వెల్నెస్ ప్రెజెంటింగ్ పార్ట్నర్గా వ్యవహరిస్తోందని తెలిపారు. ఈ ఈవెంట్కు ప్రత్యేక ఆకర్షణగా నేచరల్ ఫిట్నెస్కు మద్దతు ఇస్తూ టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. వివిధ వయసు విభాగాలు, కేటగిరీలలో.. బాడీబిల్డింగ్, ఫిట్ఫ్యాషన్, ఫిట్నెస్ మోడలింగ్, ట్రాన్స్ఫర్మేషన్ చాలెంజ్లలో పోటీలు కలవన్నారు. ఐసీఎన్ అంటే 'ఐ కంపీట్ నేచరల్లీ' ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సహజ ఫిట్నెస్, సహజ ఫిట్ఫ్యాషన్, సహజ బాడీ బిల్డింగ్ వేదిక అన్నారు. క్రీడాకారుల సమాజాన్ని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ.. మనిషి సామర్థ్యాన్ని గరిష్ఠంగా వినియోగించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. మాకు ప్రత్యేకత ఇచ్చే అంశం మా డ్రగ్ టెస్టింగ్ విధానం అన్నారు. పాలీగ్రాఫ్ టెస్టింగ్, వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ప్రోటోకాల్ ప్రకారం టెస్టులు నిర్వహిస్తామని చెప్పారు. మూత్ర నమూనాలు సేకరించి అమెరికాకు పంపిస్తా మన్నారు. సహజ ఫిట్నెస్, సహజ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచరల్ ఫిట్నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్నెస్ పోటీలను తీసుకు వస్తున్నామని చెప్పారు. అథ్లెట్లకు అంకితభావం, అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ.. కొత్త తరాన్ని ప్రేరేపించను న్నామని తెలిపారు. హైదరాబాద్లో సహజ ఫిట్నెస్, ఫిట్ఫ్యాషన్, బాడీ బిల్డింగ్లో అద్భుతమైన ప్రతిభ ఉందన్నారు. ఈసారి 400 మందికి పైగా వ్యక్తిగత అథ్లెట్లు పోటీపడుతున్నారని చెప్పారు. 950 పైగా ఎంట్రీలు వచ్చాయన్నారు. దీంతో 'డెక్కన్ అప్రైజింగ్ 2025' మా ఫెడరేషన్లో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన 70 కి పైగా ఈవెంట్లలోనే అతి పెద్దదిగా నిలవనుందన్నారు. ఇది సహజంగా డ్రగ్-ఫ్రీగా ఎలాంటి మందులు వాడకుండా నిర్వహించబడటం చాలా ముఖ్యమైన విషయం అన్నారు. భారత ప్రజలు ఆరోగ్యంగా, ఫిట్గా ఉండటానికి, డ్రగ్-ఫ్రీ క్రీడలను ప్రోత్సహించడానికి ఇది అత్యవసరమన్నారు. ఇది అంతర్జాతీయ స్థాయి పోటీ కావడంతో త్వరలో భారత ప్రతిభను బాలీ, దుబాయ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, యూరప్ మొత్తం, ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం వంటి దేశాలకు తీసుకెళ్తామన్నారు.

ఈ సందర్భంగా ఐసీఎన్ ఇండియా హెడ్ కోచ్ జోయ్ కాంట్లిన్ మాట్లాడుతూ భారతదేశంలో సహజ ఫిట్నెస్, సహజ ఫిట్ఫ్యాషన్, సహజ బాడీ బిల్డింగ్ పోటీలు గత కొన్నేళ్లుగా విపరీతంగా జరుగుతున్నాయన్నారు. ఈ రంగంలో 12 ఏళ్ల అనుభవంతో, పలు దేశాల్లో, పలు ఫెడరేషన్లలో జడ్జ్ పని చేసిన అనుభవంతో ధైర్యంగా చెప్పేది ఒక్కటే.. ఐసీఎన్ ఇండియా కేవలం బాడీ బిల్డింగ్ షో మాత్రమే కాదని, ఇది ఒక మెగా షో అని చెప్పారు. డెక్కన్ అప్రైజింగ్ 2025 రెండు రోజుల కార్యక్రమం నిజంగా ఊపిరి ఆడనివ్వని అద్భుత ప్రదర్శనగా నిలుస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా వెల్నెస్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య మాట్లాడుతూ ఒక స్పోర్ట్స్ న్యూట్రిషన్ బ్రాండ్గా భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్కి ఒక సమగ్ర ఎకోసిస్టమ్ను నిర్మించడానికి ఐసీఎన్తో భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు. డెక్కన్ అప్రైజింగ్ 2025కు మేమే టైటిల్ స్పాన్సర్లు అన్నారు. ఐసీఎన్ పోటీలలో పాల్గొనే అథ్లెట్ల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతోందన్నారు. మా లక్ష్యం భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్ను సమగ్రంగా ప్రోత్సహించడం, ఈ రంగంలో దేశం గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయడమన్నారు.




## శ్రీ రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి జయంతి వేడుకలు



కూకట్ పల్లి, ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి) :- శ్రీ రాజా బహదూర్ వెంకట్రామ్ రెడ్డి జయంతి వేడుకలు శుక్రవారం కూకట్ పల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘంలో ఘనంగా జరిగాయి. పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వెంకట్రామ్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ వెంకట్రామ్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జడల్లో నడవలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు గంగన్నగారి. హనుమంత రెడ్డి, భగవంత రెడ్డి, దాకూరి.తిరుపతిరెడ్డి , డి. సాయిరెడ్డి, రాజనర్సింహారెడ్డి, హెచ్ రాజరెడ్డి, శరత్ రెడ్డి, బుచ్చిరెడ్డి, జాల శంకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి,సురేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9న వికలాంగుల మహాగర్జన విజయవంతం చేయాలి.




సికింద్రాబాద్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) ఎం ఆర్ పి ఎస్,వి హెచ్ పి ఎస్,ఎస్ సి హెచ్ పి ఎస్,ఎం ఎస్ పి ల అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సెప్టెంబర్ 9న హైదరాబాద్,పెరేడ్ గ్రౌండ్స్ లో జరగనున్న వికలాంగుల మహాగర్జన విజయవతం చేయాలని కంటోన్మెంట్ నియోజకవర్గ ఇంచార్జి ఇటుక శ్రీకిషన్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ బస్తీల్లో శుక్రవారం సమావేశాలు నిర్వహించారు.కంటోన్మెంట్ నియోజకవర్గం 6వ వార్డులోని అంబేద్కర్ నగర్,5వ వార్డులోని వెస్ట్ మారేడ్ పల్లి బస్తిలలో పలువురు వృద్ధులు, వితంతువులు,వికలాంగులతో శుక్రవారం బస్తీ సమావేశాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎం ఎస్ పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు హాజరై మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుత పెన్షన్ దారులందరికి పెన్షన్ పెంపు,అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్ లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు.ఆంధ్రప్రదేశ్ లో లాగా వికలాంగుల పెన్షన్ 4వేల నుండి 6వేలకు,వృద్ధులు,వితంతువుల పెన్షన్ 2016నుండి 4వేలకు,తీవ్ర వైకల్యం,తీవ్ర రోగ గ్రస్తులకు 15వేలకు పెంచాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు మంద మధుకర్,విష్ణు,బేగారి నరసింహా, నరేష్,అనిల్,రమేష్,రాజేష్,సి హెచ్ పి ఎస్ కంటోన్మెంట్ ఇంచార్జి రేఖ,సరిత,గంగ పలు బస్తీల వృద్ధులు, వితంతువులు ,వికలాంగులు పాల్గొన్నారు.

## తెలంగాణ పౌరులలో సైబర్ మోసం అవగాహన కార్యక్రమం

**ఎస్ బి ఐ డీజీఎం బిపిన్ కుమార్ సింగ్**






శేరిలింగంపల్లి,ఆగస్ట్ 22 (ప్రజాజ్యోతి): తెలంగాణ పౌరులలో సైబర్ మోసం అవగాహన కల్పించడంలో భాగంగా,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ,హైదరాబాద్ సర్కిల్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు,ఎన్ జి ఓ లు, కార్యాలయాలు,మాల్స్, మెట్రో స్టేషన్లు,పార్కులు మొదలైన వివిధ ప్రదేశాలలో వివిధ డిజిటల్ మోసాల అవగాహన కార్యకలాపాలను నిర్వహిస్తోంది.వివిధ రకాల సైబర్ మోసాల పై ఎస్ బి ఐ వివరణాత్మక ప్రజెంటేషన్ను విద్యార్థులు జాగ్రత్తగా,అప్రమత్తంగా ఉండాలని,వారి సర్కిల్లో అవగాహనను వ్యాప్తి చేయాలని జ్ఞానోదయం చేసింది.అవగాహన ఉత్తమ రక్షణ అని విద్యార్థులకు వివరించబడింది సమావేశంలో చర్చించబడిన చేయవలసినవి చేయకూడనివి తప్పకుండా పాటించాలని సూచించారు. 1930 యొక్క ప్రాముఖ్యత, సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ నంబర్ తో పాటు వివరించబడింది. ఆర్.బి.ఐ ఇంటిగ్రేటెడ్ ఆర్ బి ఐ అంబుడ్స్మన్ పథకం 2021ని చేసింది మరియు ఫిర్యాదుల పరిష్కారానికి అందుబాటులో ఉన్న వివిధ ఎంపికలను వివరించింది.ప్రజెంటేషన్ తర్వాత,విద్యార్థుల ప్రశ్నలకు అధికారులు సమాధానమిచ్చారు. విద్యార్థులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు మరియు కార్యక్రమం నిజంగా ఉపయోగకరంగా ఉందని సైబర్ మోసాల నుండి తమను తాము రక్షించుకోవడానికి తమకు తెలియని వివిధ విషయాల గురించి తెలుసుకున్నారని తెలియజేశారు.

## ఎన్ఆర్ఈజీఎస్ 2025 పనుల జాతర ప్రారంభం

**పనుల్ని ప్రారంభించిన**

**మండల స్పెషల్ ఆఫీసర్ మాధవ రావు**

**ఎంపీడీవో రాధా రాణి**



యాచారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి): ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ -2025 పనుల జాతరతోపాటు, కొత్తగా చేపట్టి పనులకు భూమి పూజ కార్యక్రమంలో భాగంగా చౌదర్‌పల్లిలో పౌల్ట్రీ షెడ్, సీతాఫలం మొక్కల పెంపకాన్ని మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీవో రాధా రాణి ప్రారం భించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పనులు ప్రారంభించేందుకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ఏడాది మంజూరైన పనుల్ని పూర్తి చేసి వాటన్నిటినీ ప్రస్తుతం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. పూర్తి చేసిన పనుల్ని ప్రారంభించడంతోపాటు మరిన్ని కొత్త పనుల్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ లో లబ్దిదారులు చేపట్టిన పనులు ఆధారంగా పనుల జాతరను మరింత విస్తరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లింగయ్య, ఉపాధి హామీ ఇంజనీరు శివశంకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గులాం అక్బర్, మస్కు నరసింహ, ఏపీఓ లింగయ్య, ఉపాధి హామీ ఇంజనీరు శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, నాయకులు ఉప్పల భాస్కర్, జయ ప్రకాష్ ఇతరులున్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రులను ఆహ్వానించిన బాలాపూర్ గణేశుని ఉత్సవ కమిటీ

**టీపీసీసీ కార్యదర్శి యెలిమేటి అమరేంద్ర రెడ్డి**





మహేశ్వరం, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కను, ఐటీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి డి శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బాలాపూర్ గణేశుని దర్శనానికి బాలాపూర్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వానించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియూ టీపీసీసీ కార్యదర్శి యెలిమేటి అమరేంద్ర రెడ్డి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్ళెం నిరంజన్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, పారిజాత,ఎర్ర జైహింద్, టేకుల శశిధర్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, %౧ఎ% సెల్ వైస్ చైర్మన్ బాల లింగం జంగయ్య, మనోహర్, బాను కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని

**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



మహేశ్వరం, ఆగస్టు 22,( ప్రజా జ్యోతి) గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనము సమావేశ మందిరంలో గణేష్ చతుర్థిఉత్సవాల ఏర్పాట్ల పై డిసిపిలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయన్నునందున, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జిల్లాలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు 44 చెరువులను గుర్తించినట్లు తెలిపారు. గణేష్ శోభాయాత్ర నిర్వహించే దారిలో గుంతలు పడిన రహదారులు, ప్యాచ్ వర్క్ రిపేర్ పనులు, గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రెన్లు, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లుపోమున్సిపల్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలసి చేపట్టాలని, అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని సమన్వయముతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగించాలని, సమస్యలు ఎక్కువగా ఉన్నచోట భారీ బందోబస్తు కల్పించాలని, సిసి కెమెరాలు ఏర్పాట్లు చేయాలని, భారీ కేడింగ్, బందోబస్త్, మెడికల్, సానిటేషన్, కంట్రోలింగ్ రూం తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నంబరింగ్ ఇచ్చిన మండపాల దగ్గర పరిశుభ్రత పాటించాలని, మండపాల దగ్గర ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఫాగింగ్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యుత్ కు సంబంధించి పోల్స్ అవసరమున్నచోట ఏర్పాటు చేయాలని, లోహ్యాంగింగ్ వైర్స్ ని సరి చేయాలని అన్నారు. విగ్రహాలు ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జనం సమయంలోపోపేలాడే తీగలు, వంగి ఉన్న చెట్లు, తదితర వాటిని తొలిగించాలని తెలిపారు. చెరువుల వద్ద క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలి సూచించారు.భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసేలా, నిమజ్జనం సమయంలో చెరువుల వద్ద అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండ విద్యుత్ సరఫరా చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఏర్పాట్లు చేపట్టేలా అధికారులకు సూచనలు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డిసిపి సునితా రెడ్డి, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, శంషాబాద్ అడిషనల్ డిసిపి కె. రామ్ కుమార్,

మాదాపూర్ అడిషనల్ డిసిపి సాయిరామ్, ఆర్డీఓలు అనంత రెడ్డి, చంద్రకళ, సరిత, జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దయనీయ స్థితిలో సుల్తాన్పూర్ అంగన్వాడి

**వైద్య సేవల లోపంపై బీజేపీ తీవ్ర ఆగ్రహం**

**వ్యక్తం చేసిన బీజేపీ పార్టీ అధ్యక్షుడు**

**రాళ్ళగూడం రామకృష్ణారెడ్డి**





మహేశ్వరం, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామ అంగన్వాడి భవనం పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. 1989లో నిర్మించబడిన ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి oది. గోడలు పాడైపోవడం, పైకప్పు లీక్ అవడం, శుభ్రత లేకపోవడం, చెత్తతో నిండిన తరగతి గదులు, ఉపయోగించలేని మరుగుదొడ్లు చిన్నారుల ఆరోగ్యం మరియు భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారాయని బడంగ్ పేట బీజేపీ పార్టీ అధ్యక్షుడు రాళ్ళగూడం రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక మరొక ముఖ్యమైన సమస్య ఏమిటంటే, గత రెండు సంవత్సరాలుగా ఈ గ్రామానికి గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు వైద్యులు కానీ నర్సులు కానీ రాకపో వడం. ప్రాథమిక వైద్య సేవలు అందక, గర్భిణీ స్త్రీలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి స్థానికుల ప్రాణాలతో ప్రహసనం చేస్తున్నట్టే అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుల్తాన్పూర్ గ్రామం దశాబ్దాలుగా ప్రభుత్వ నిర్లక్ష్యా నికి బలవుతోంది. పిల్లల కోసం ఉన్న అంగన్వాడి శిథిలావస్థలో ఉండటం, వైద్య సేవలు అందక గర్భిణీ స్త్రీలు ప్రమాదంలో పడటం అమానవీ యమైన విషయం. ఈ సమస్యలపై ఇప్పటికీ చర్యలు తీసుకోకపోతే బీజేపీ పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతుంది. సంబంధిత అధికారులు, ముఖ్యంగా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తక్షణమే స్పందించాలి" అని హెచ్చరించారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

### ఇంటింటికి జ్వరాల సర్వేను నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



కలెక్టర్ మహేశ్వరం 22,(ప్రజా జ్యోతి) ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం తోపాటు సోమవారం నుండి ఇంటింటికి జ్వరాల సర్వేను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి పారిశుద్ధ్యం వనమహోత్సవం, త్రాగునీటి వసతి ఇందిరమ్మ ఇళ్లు పై ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే చేపట్టాలని అన్నారు.వైద్య అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామాలలో, మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం పనులు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండడానికి చర్యలు చేపట్టాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఆయిల్ బాల్స్ ను వాటర్ నిలిచి ఉన్నచోట వేయాలన్నారు.ట్యాంకులలో నిల్వ ఉన్న నీటి మొత్తాన్ని పారవేయాలి అన్నారు. ఓ.హెచ్.యస్.ఆర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు బ్లీచింగ్, క్లోరినేషన్ తో శుభ్రం చేసి కొత్త నీటిని నింపాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని అన్నారు.

వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామాల్లో డెంగ్యూ ,మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు.

ముందు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామాలలో మున్సిపల్ పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలో సమన్వయంతో పంచాయతీ, మల్టీపర్పస్ సిబ్బందితో గ్రామంలో అవసరమైన పారిశుధ్య పనులకు చర్యలు చేపట్టాలన్నారు. దోమల ద్వారా డెంగ్యూ ,చికెన్ గున్యా ,మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. వర్షానికి పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పోల్స్ గుర్తించి మరమ్మత్తులు చేయించాలని ట్రాన్స్కో అధికారులకు తెలిపారు. గ్రామాలలో పాఠశాలలో,అంగన్ వాడి కేంద్రాలలో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో నివసించే ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడాలన్నారు. వర్షానికి డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలన్నారు. వర్షం నీరు నిలువ ఉంచకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లనుశుభ్రం చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో పర్యటించి పైప్ లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు.వన మహోత్సవం పై సమీక్షిస్తూ జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం సాధించేందుకు శాఖల వారీగా లక్ష్యాలను ఈ నెల 31వ తేది లోపు ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షిస్తూ గ్రౌండింగ్ చేసి బేస్మెంట్ లెవెల్ వరకు వచ్చిన ఇండ్లకు పేమెంట్ చేయాలని, త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

### 17వ డివిజన్ సాయిబాబా కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన

### అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర



రాజేంద్రనగర్, ఆగష్టు 22 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 17వ డివిజన్ సాయిబాబా కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.

ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేదునూరు గ్రామంలో జాతర పనులు

### వర్టికల్ సోప్ పీట్‌కు శంకుస్థాపన చేసిన నేదునూరు స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ వై లావణ్య





మహేశ్వరం, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పనుల జాతర 2025 కార్యక్రమం నేదునూరు గ్రామంలో నేదునూరు స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ వై లావణ్య ఆధ్వర్యంలో ఎస్సి బాలుర వసతి గృహం వద్ద 98,300 రూపాయలతో వర్టికల్ సోప్ పీట్ శంకుస్థాపన చేసారు. అలాగే గత సంవత్సరం ఉపాధి హామీ పనులు 100 రోజులు చేసిన ఎగిరిశెట్టి శివయ్యను గ్రామపంచాయతీ వద్ద సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజేష్ గౌడ్,టిఏ రవికుమార్, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండల్ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, అంకగల్ల దర్శన్,యస్సి సెల్ అధ్యక్షులు అంకగల్ల జగన్, యండి అలీం బేగ్,ఎర్ర యాదయ్య, రంగని వెంకటేష్,కన్నయ్యగారి యాదయ్య ఫిల్డ్ అసిస్టెంట్ శేరిగే రాములు, హాస్టల్ సిబ్బంది, కారోబార్ మహేందర్, మధు,గ్రామపంచాయతీ సిబ్బంది ఎగిరిశెట్టి యాదయ్య, యండి ఖలీల్,యాదయ్య,నర్సింహా, లంక్షయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు

### రాజేశ్వరి ఫౌండేషన్ అనాథ వృద్ధాశ్రమంలో ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామారావు ఆధ్వర్యంలో భోజనం, పండ్లు, స్వీట్స్ పంపిణీ.

### వృద్ధులకు అందజేసిన కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, జాయింట్ సెక్రటరీ నాగుల అంజిబాబు.



కూకట్ పల్లి, ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి): శేర్లింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ పరిధిలోని రాజేశ్వరి ఫౌండేషన్ అనాధ వృద్ధాశ్రమంలో పద్మ భూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామారావు, కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు అన్న సమారాధన భోజన కార్యక్రమం, పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ సినిమా, సమాజం, ప్రజా జీవన రంగాలలో విశిష్టమైన సేవలు గర్వకారణమే కాకుండా స్ఫూర్తిదాయకంగా నిలిచాయని అన్నారు. ఆయన తెలుగు సినిమాకు చేసిన సేవలు, అందించిన వినోదం ఎప్పటికీ మరిచిపోలేనిదని కొనియాడారు. అలాగే రాజకీయ రంగం నుంచి పలువురు నేతలు కూడా చిరంజీవి సేవాభావం, ప్రజల పట్ల ఆయన చూపిన మమకారం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చిరంజీవి ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటూ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మురళి తదితరులు పాల్గొన్నారు.

## చెత్త చెదారంతో మక్త కాల్వ పట్టించుకోని అధికారులు



**ఘట్ కేసర్, ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి)** కాల్వలు చెత్త చెదారం తో నిండి పోతున్నాఏ ఒక్క అధికారి పట్టించుకుకుండా ఉండడం తో మురికి కా లవాల్ల తయారువుతున్నాయి,ఘట్ కేసర్ మండలం లోని ఎదులాబాద్, కొఱ్ఱెముల, వెంకటాపూర్ మక్త గ్రామాలతో పాటు మరి కొన్ని గ్రామాలున్నాయి, ఈ గ్రామాలకు వెళ్ళాలన్నా రోడ్డు అద్వానంగా ఉండడం తో వర్షం నీరు రోడ్డు పైకి వస్తుందని, ప్రయనీకులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, స్థానికులు తెలిపారు,మురికి నీటి కాల్వ పక్కన మత్తడి నిర్మించడం తో చెత్త చెదారం కాల్వ లో నే వేస్తున్నారు,మక్త కు వెళ్లే కాల్వ నీరు ఎదులాబాద్ కు వెళ్తాయి, 11గ్రామాలకు చెందిన రైతుల పంట పొలాల నీరు కాల్వ లో చెత్త, చెదారం వేయడం తో నీరు నిలిచి పోయి మురికి నీరు గా మారడం వల్ల దోమలు పెరిగి అనేక మంది రోగాల బారిన పడుతున్నారని ప్రయాణం చేయాలన్నా ఇబ్బందిగా నే ఉందని, పై అధికారులు స్పందించి ఈ కాల్వ ను శుభ్రం చేయాలని వివరిస్తున్నారు,

## ఆరోగ్య సమస్యలకు ఆయుష్మాన్ భారత్




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి అన్నారు. శుక్రవారం న్యూ మారుతీ నగర్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆయుష్మాన్ కార్డులను ఉచితంగా డౌన్లోడ్ చేసి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ వి ఆర్ మూర్తి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ప్రభుత్వ వైద్యశాలలతో పాటు కార్పొరేట్ వైద్యశాలల్లో కూడా ఐదు లక్షల వరకు ఉచితంగా ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందని ఇది పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని మూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ కార్డులను 272 మంది ఉచితంగా పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి నరసింహులు తోపాటు బ్రాహ్మణ ఐక్యవేదిక కమిటీ సభ్యులు శ్రీనివాస్ సోమేశ్వరులు శిరీష శైలజ ఆనంద్ సురేష్ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ గ్రామపంచాయతీ వర్కర్ గా ఎంపికైన లలిత

### లలితను సన్మానించిన మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఒ



**యాచారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** యాచారం గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ వర్కర్ గా విధులు నిర్వర్తిస్తున్న లలిత బెస్ట్ జిపి వర్కర్ గా ఎంపిక అయింది. ఎంపికైన లలితను శుక్రవారం యాచారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీవో రాధా రాణి సన్మానించారు. లలిత గ్రామపంచాయతీ బెస్ట్ వర్కర్ గా ఎంపిక కావడంతో పాటు ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని రోజులు నిర్వహించినట్లు తెలిపారు. ఇందుకుగాను లలితను సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఇంజినీరు శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, నాయకులు ఉప్పల భాస్కర్, జయప్రకాశ్ తదితరులు ఉన్నారు.

# మహిళలకు తులం బంగారం ఎక్కడ?

### మహిళ శక్తికి ప్రధాని మోడీ ప్రాధాన్యం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యం

### జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



**చేవెళ్ల ఆగస్టు 22(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆడపిల్లల పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఏమైందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ప్రశ్నించారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో ప్రవాస యోజన పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, జిల్లా అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్ తో కలిసి మహిళా సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలు ఇచ్చి మహిళలను,ప్రజలను మోసం చేసింది అన్నారు. మహిళలకు తులం బంగారం, ఏమైందని ప్రశ్నించారు.అర్హులకు ఇందిరమ్మ ఇల్లు రైతు బంధు లాంటి పథకాలు పక్కాగా అమలు చేయడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చినా గతంలో నాలుగు సార్లు వచ్చే బస్సులు ఇప్పుడు ఒకసారి కూడా సరిగా రావడం లేదని మహిళలు ఫిర్యాదు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీ మహిళా సాధికారతకు ఏనలేని కృషి చేస్తున్నారని 5 కిలోల రేషన్ బియ్యం ఉజ్వల పథకం కింద గ్యాస్ సిలిండర్ ముద్ర లోన్లు స్టాండర్డ్ ఇండియా స్టార్ట్ ఆఫ్ ఇండియా పథకం కింద పది లక్షల నుంచి కోటి వరకు షూరిటి లేకుండా మహిళలకు రుణాలు ఇస్తున్నారని వెల్లడించారు. జన్ ధన్ యోజన కింద బ్యాంకు అకౌంట్ లో ఓపెన్ చేయించడమే కాకుండా నెలకు ఒక రూపాయి చెల్లిస్తే 2 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నారన్నారు. ఆడపిల్ల పుడితే సుకన్య సమృద్ధి యోజన భేటి పడావో బేటి బచావో లాంటి పథకాలతో ఆర్థికం విద్యాపరంగా సపోర్టు ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని ఒక్కసారి బిజెపి పార్టీకి కూడా అవకాశం ఇవ్వాలని కోరారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం**

### జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు ఖాయమని జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. స్థానిక సంస్థల గెలుపు కొరకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పార్టీ నాయకులకు గెలుపు కొరకు నిరంతరం పోరాడుతానని రత్నం తెలిపారు. తన ఊపిరి ఉన్నంతవరకు చేవెళ్ల నియోజకవర్గ ప్రజల కోసం పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, ధార్మిక శాఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్, యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి, గౌండ్ల కృష్ణ గౌడ్, మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, ఇంద్రసేనారెడ్డి, కృష్ణమోహన్, అశోక్, జయ సింహారెడ్డి, మల్లారెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు చీర శ్రీనివాస్ యాదవ్, మహిళా జిల్లా కార్యదర్శి కావ్య కృష్ణ గౌడ్, ప్రకాష్, అభిలాష్, కరికే శ్రీనివాస్, రవీందర్, రామకృష్ణ, కరుణాకర్ రెడ్డి, బిజెపి బీజేవైఎం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంపొందించేవి దేవాలయాలు



### తాజా మాజీ సర్పంచ్ ఎండి హబీబుద్దీన్

### ఈదమ్మ తల్లి దేవాలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట

### గుడి నిర్మాణదాత హబీబుద్దీన్ కు ఘనంగా సన్మానం

**యాచారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావం పెంపొందించడానికి ఆలయాలు నిలయాలుగా దోహదపడతాయని తాజా మాజీ సర్పంచ్ ఎండి హమీబుద్దీన్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లిలో కంబాలపల్లి కుటుంబీకులు నిర్మించిన శ్రీ శ్రీ ఈదమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాల్లో ప్రజల్లో భక్తుల్లో ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం సంతరించుకుంది. దేవాల యాల నిర్మాణం తోనే ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన అలవడుతుందని హబీబుద్దీన్ అన్నారు. దేవాలయ నిర్మాణం హర్షణీయమని అన్నారు.

తాజా మాజీ ఉపసర్పంచ్ కావలి జగన్, ఇతరులతో పాటు నిర్వాహకులు దేవాలయ నిర్మాణ దాత హబీబుద్దీన్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మణికంఠ చారి, బొల్లంపల్లి ఆంజనేయులు, కంబాలపల్లి కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా

# పనుల జాతర

**బాచుపల్లిలో ప్రత్యేక అధికారి ఖజా హబీబులద్దీన్,కార్యదర్శి శ్రీనివాస్**

**జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి**





మహేశ్వర ఆగస్టు 22, (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె జాతర రెండవ విడుత కార్యక్రమలో భాగంగా కందుకూరు మండలం బాచుపల్లిలో ప్రత్యేక అధికారి ఖజా హబీబులద్దీన్,కార్యదర్శి శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పనుల జాతరలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 80,000(ఎనబై వెలతో) నిర్మాణం చేసిన పశువుల సెడ్ ను 25 వేలతో నిర్మించనున్న కంపోస్టు పిట్ నిర్మాణం కొరకు ముగ్గును పోసి ప్రారంభిచిన అనంతరం. పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, పల్లెల్లో మౌలిక వసతుల విస్తరణ లక్ష్యంగా రూ. 2,199 కోట్ల తో పనుల జాతర కార్యక్రమం ద్వారా తెలంగాణ పల్లెల్లో లక్షకు పైగా పనులు లక్ష్యంగా. మార్చి 2026 నాటికి అన్ని పనులను పూర్తి చేసేలా ప్రజా ప్రభుత్వం కార్యచరణ రూపొందించిందన్నారు. ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణాభివృద్ధికి ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుంది.

ఇది రాజకీయాలకు అతీతమైన పండుగ. ఈ జాతరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల మరుగుదొడ్లు, పశువులు, మేకలు మరియు కోళ్ల షెడ్‌లు, వ్యవసాయ చెరువులు, ఓపెన్ బావులు, నర్సరీలు, తోటలు, నీటి సేకరణ చెరువులు, సిసి రోడ్లు, చేపల చెరువులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణంతో సహా విస్తృత శ్రేణి గ్రామీణ పనులను గ్రామీణాభివృద్ధి కోసం ప్రజా ఉద్యమంగా నిర్వహిస్తున్న పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది అని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాది హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మద్దెల రాములు,మాజీ సర్పంచ్ యలాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవులపల్లి క్రిష్ణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు వెంకటేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొంతం యుగెందర్ రెడ్డి,అనెగోని నవీన్ గౌడ్,మలగల విజయ్ కుమార్,కాటం దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పనుల జాతర

**ఘటగాళ్ల వెంకటమ్మ పౌల్ట్రీ ఫార్మ్‌ను ప్రారంభించిన మహేశ్వరం పిడిఓ శైలజ రెడ్డి**



మహేశ్వరం, ఆగస్టు 22,(ప్రజా జ్యోతి) పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృధి శాఖ అద్వర్యంలో శుక్రవారం నుండి పల్లెల్లో పనుల జాతర కార్యక్రమములో భాగంగా శుక్రవారం నాడు తుమ్మలూరు గ్రామ పంచాయతిలో జరిగిన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఘటగాళ్ల వెంకటమ్మ పౌల్ట్రీ ఫార్మ్ మండల అభివృద్ధి అధికారి శైలజ రెడ్డి చే ప్రారంబించడం జరిగింది. మహేశ్వరం గ్రామపంచాయతిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (బాలుర ) కమ్మునిటీ సోక్ పీట్ కు శంఖు స్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎంపిఓ ఎన్.రవీందర్ రెడ్డి,ఉపాధి హామి ఆదిత్య రాజ్ , సిసి యాదయ్య తుమ్మలూరు పంచాయతి కార్యదర్శి అలవేలు,మహేశ్వరం పంచాయతి కార్యదర్శి సుజాత ,ఉపాధి హామి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## నార్సింగిలో రోడ్డు అక్రమలపై

# మున్సిపల్ అధికారులు కొరడా

**6వ వార్డు గిరిగిరి గడ్డలో రోడ్డును ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను కూల్చి వేసిన మున్సిపల్ అధికారులు**

**మున్సిపల్ అధికారులకు నిర్మాణదారులకు మధ్య వాగ్వివాదం**

**భారీ పోలీసు బందోబస్తు మధ్య నిర్మాణాల కూల్చివేతలు**

**రోడ్డు ఆక్రమించి ఎవరు నిర్మాణం చేపట్టిన చర్యలు తప్పవు- నార్సింగి మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక అధికారి మణిహారిక**



రాజేంద్రనగర్, ఆగష్టు 22 (ప్రజా జ్యోతి) రోడ్డు ఆక్రమించి ఎవరు నిర్మాణం చేపట్టిన చర్యలు తప్పవని నార్సింగి మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక అధికారి మణిహారిక హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులోని గిరిగిరి గడ్డలో కొందరు రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదు రావడంతో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాలతో పట్టణ ప్రణాళిక అధికారి మణిహారిక ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్కడకు వెళ్లి అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తుండగా నిర్మాణదారులకు మున్సిపల్ అధికారుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది.అనంతరం అక్రమ నిర్మాణాలను పూర్తిగా మున్సిపల్ అధికారులు నేలమట్టం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా పూటపాట్లపై ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని అన్నారు. మున్సిపాలిటీలు ఎవరు నిర్మాణాలు చేపట్టిన అనుమతి తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. నిబంధనలకు లోబడే స్టేట్ బ్యాక్ పాటిస్తూ నిర్మాణం చేయాలన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టి నష్టపోవద్దన్నారు.రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన ఫుట్పాత్లపై కూడా ఎవరు వ్యాపారాలు చేయొద్దని అలా ఎవరైనా చేస్తే వాటిని కూల్చి వేయడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎవరు అనుమతి లేకుండా నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టిన నేరుగా మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.



## మొయినాబాద్‌లో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్






మొయినాబాద్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) : చేవెళ్ల పర్యటన ముగించుకొని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు బీజాపూర్ హైవేపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో భారీ ట్రాఫిక్ జామ్ కావడంతో నార్సింగి చేవెళ్ల ఏసీపీలు రంగంలోకి దిగి రామచందర్ రావుతో పాటు మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ లతోపాటు మరికొంతమంది బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. అనంతరం రామచందర్ రావు మీడియాతో పాటు 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ సర్కారు, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ లో ఇటీవల కురిసిన వానలకు ఎంత బీభత్సం జరిగిందో చూశామని, అధికారులకు అప్రమత్తంగా ఉండాలని చెప్పినా పట్టించుకోలేదని మండిపడ్డారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందని, రోడ్లు గుంతలమయంగా మారాయని, ట్రాఫిక్ నియంత్రణ లేదని, చెత్త వాసనతో కాలనీలు నరకప్రాయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు, విద్యుత్ సమస్యలు నిత్యకృత్యం అయ్యాయని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నగరంలో శ్రీకృష్ణుడి రథం మీద హైటెన్షన్ వైర్లు పడితే ఆరుగురు చనిపోయారని, మరుసటి రోజే అంబర్ పేటలో ఒకరు, సికింద్రాబాద్ మరొకరు చనిపోయారని వాపోయారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం,మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్, మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి , గున్నాల గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మోత్కుపల్లి మాజీ సర్పంచ్ రామచంద్ర రత్నం, శేఖర్, జగపతి యాదవ్, ప్రభాకర్ యాదవ్, శ్రావణ్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు,